జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం, 23, జులై 2024 9 పేజీలు

## వైద్య విద్యార్థులకు ఐ.యు.ఐ చికిత్స విధానంపై
# అవగాహన సదస్సు





3లో..



# పె(గ)ద్దల పంచాయితీ

- పద్ధతులు మారుస్తున్న గ్రామాల మనుషులు
- పైసలు ఉంటేనే పంచాయితీ

**సైదాపూర్, జూలై22( ప్రజా జ్యోతి):** పెద్ద మనుషులు కారు వీరు గద్దలు శవాల మీద మరుమరాలు ఏరుకొనడానికైనా సిద్ధమై దొంగకు చెప్పే మేలు అనే విధంగా తయారయింది వీరి పరిస్థితి మీకు ఎలాంటి బాధలు ఉంటే మాకేంటి మా ఇల్లు ఎలా గడవాలి పనులు వదిలిపెట్టుకొని మీ చుట్టూ తిరగాలా మాకు ఏమీ పని పాట లేదా మేము పంచాయతీకి రావాలంటే మా మామూలు మాకు ముట్ట వలసిందే అంటూ ఉ కం జారీ చేస్తూ బాధల్లో ఉన్న వారిని సైతం ఇక్కుని బాధలకు గురి చేస్తున్నారు కద్దర్ ఇస్త్రీ లేని అంగి వీరి ఒంటిపై ఉండదు చెమట పట్టదు కష్టపడేది లేదు ప్రతిరోజు వీరింటా పంచభక్షపరమన్నాలే అడుక్కున్నోనికి ఒకే కూర అడుక్కునే వాడికి 66 కూరల విధంగా వీళ్ళ రాజసానికి సమీలో ఉన్న నిరుపేదలు ఎందరో ఊళ్లో ఏ చిన్న పంచాయతీ అయినా వీళ్ళ చెంతకు చేరవలసిందే ఇరువైపుల పెద్ద మనుషులు వీరే ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తే వారి పక్షాన్నే నిలుస్తుంది వీరి న్యాయం ఇటు గ్రామాల్లో పాటు వీరి సేవలు నిత్య నూతనం అంతా పైసా మయమే ఇటు అధికారులు అటు పోలీసులతో సహా రాజకీయాలతో వీరికి సంబంధాలు ఉండటమే వీరి వ్యాపారానికి పెట్టుబడి.




## కొత్త కలెక్టరేట్‌ను సెప్టెంబర్ 15 వరకు సిద్ధం చేయండి



8లో..

## ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి



4లో..

# లయన్స్ క్లబ్, ఐపిఎస్ పాఠశాల ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆమోద దినోత్సవ భారీ ర్యాలీ






సుల్తానాబాద్,జులై 22 ( ప్రజా జ్యోతి ):
లయన్స్ క్లబ్,ఐపిఎస్ పాఠశాల ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో సోమవారం జాతీయ పతాక ఆమోద దినోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా మొదటి ఉప గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాములు,సీఐ సుబ్బారెడ్డి జెండా ఊపి జాతీయ పతాక ర్యాలీని ప్రారంభించారు.లయన్స్ క్లబ్ ప్రతినిధులతో పాటు ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా 100 మీటర్ల భారీ త్రివర్ణ పతాకాన్ని పట్టుకొని పట్టణ పురవీధుల గుండా దేశభక్తి నినాదాలతో,ఆట పాటలతో నృత్యాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యాన్ని పొందిన మన దేశ పౌరులకు స్ఫూర్తినిస్తూ జాతీయ సమైక్యతను పెంపొందించడంలో భాగంగా పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని 1947 జూలై 22వ తేదీన మన భారత రాజ్యాంగం ఆమోదం తెలిపిందని దాని యొక్క గొప్పతనాన్ని పవిత్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను విధేయతను చూపాలని సభ్య దేశాలలో అది సగర్వంగా ఎగిరేటట్లు చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్,జి ఎల్ టి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,జిల్లా కో ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్,జూలూరి అశోక్ సభ్యులు పిట్టల వెంకటేశం,పూసాల సాంబమూర్తి,గజభింకర్ జగన్, నాగమల్ల ప్రశాంత్, చకిలం వెంకటేశ్వర్లు,పూసాల రామకృష్ణ,తూర్పాటి భార్గవ్ కృష్ణ, ఎస్సై శ్రవణ్ కుమార్, ఐపిఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి క్రిష్ణ ప్రియ విద్యార్థినీ విద్యార్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే జీతం నుంచి ఆర్థిక సాయం



## ఒక్కొక్క బాధితునికి 10వేల చెక్కు అందజేత

## అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

## నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు

## వర్షాకాలం దృష్ట్యా పనులు జాప్యం చేయద్దు

## నియోజకవర్గంలోని పలు చెరువులు మరమ్మతులు చేపట్టాలి

## నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, జూలై22( ప్రజా జ్యోతి):
హుజురాబాద్ పట్టణంలో చిరు వ్యాపారుల షాపులు అగ్ని ప్రమాదంలో 31 షాపులు దగ్ధమై రోజులు గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, యాక్షన్ డ్రామాలు ఆపి వారికి నష్టపరిహారాన్ని అందించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ లో చిరు వ్యాపారులకు ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. హుజురాబాద్ నడిబొడ్డున షార్ట్ సర్క్యూట్ జరిగి 30 షాపులకు అగ్నిప్రమాదంలో చిరు వ్యాపారుల షాపులు దగ్గం కావడం బాధాకరమన్నారు..చిరు వ్యాపారుల జీవనాధారమైన షాపులు దగ్ధమైన విషయం తెలిసి గుండె బరువు ఎక్కిందని అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు వచ్చి వారికి ఏదైతే మాట ఇచ్చాను దాని ప్రకారమే నా జీవితంలో నుంచి ఒక్కో షాపుకు పదివేల చొప్పున 3 లక్షల పదివేల ఇచ్చానని, పునర్నిర్మాణం కోసం కూడా లక్ష రూపాయలు అందించానన్నారు. వ్యాపారుల కుటుంబాలు బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఇంత పెద్ద మొత్తంలో అగ్ని ప్రమాదం జరిగిన ప్రభుత్వం స్పందించలేదని కనీసం మంత్రి కూడా ఇటువైపు తొంగి చూడకపోవడం సిగ్గుచేటు అన్నారు. చిరు వ్యాపారులపై ప్రభుత్వానికి ఇంత చిన్నచూపు ఎందుకని అసలు ప్రభుత్వం ఉన్నట్టా లేనట్టా అని ఆయన ప్రశ్నించారు. అగ్ని ప్రమాదం జరిగి ఇన్ని రోజులు గడిచిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే ప్రభుత్వ అధికారుల అందరితో వచ్చి ప్రమాదం జరిగిన తీరుతోపాటు ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం సాయం ఎందుకు అందించడం లేదు చెప్పాలని అన్నారు. అగ్ని ప్రమాదంలో దగ్ధమైన షాపులు అన్నిటికీ ప్రభుత్వం లక్ష రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.వాళ్లకు పర్మినెంట్ షెటర్లు వేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం యాక్షన్ చేయడం బంద్ చేసి పనిచేయడం నేర్చుకోవాలని ఆయన అన్నారు. చిరు వ్యాపారుల నష్టపరిహారంపై ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీ సెషన్ వరకు ఆగుతానని అప్పటి వరకు కూడా ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు ఇచ్చి వారికి సాయం అందించకపోతే తర్వాత ప్రభుత్వం పై తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అలాగే గత మూడు రోజులుగా హుజురాబాద్ నియోజకవర్గం లో ఏడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో నియోజకవర్గంలోని వీణవంక మండలం మామిడాలపల్లి ఆవ్లెట్ గ్రామమైన గొల్లపల్లిలోని బ్రిడ్జ్ పూర్తిగా పాడైపోయిందని, దీంతో రాకపోకలు కూడా నిలిచిపోయాయని వెంటనే దాన్ని మరమ్మత్తులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మాచినపల్లి గ్రామ ఊరుకుంట చెరువు తెగిపోయే ప్రమాదం ఉందని, చెరువు అవతల 1000 ఎకరాల భూమి ఉంటుందని వెంటనే మరమ్మత్తులు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా పెద్ద పాపయ్యపల్లి ఎల్లమ్మ చెరువు కూడా నీరు ఎక్కువ పోతుందని కట్టతెగే ప్రమాదం ఉందని వెంటనే వీటన్నిటి పనులు పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. హుజురాబాద్ లోని బొడిగా జంగాల కాలనీ మొత్తం వర్షాలతో అతలాకుతలమైందని వారికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించాలన్నారు..ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక - శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ఎంపీపీ రాణి-సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ప్రతాప తిర్మల్ రెడ్డి, కేశిరెడ్డి లావణ్య, నరసింహారెడ్డి, మొలుగు సృజన- పూర్ణచందర్, రమాదేవి,ప్రతాప మంజుల కృష్ణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి టాప్ ప్రియారిటి ఇవ్వండి

### అమ్మ ఆదర్శ పాఠశాలల ఎంబీ రికార్డులు సత్వరమే పూర్తి చేయండి

### వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 223 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 28 పోలీస్ కమిషనర్ కార్యాలయానికి 8, కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 12, కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయానికి 12, గంగాధర తహసిల్దార్ కార్యాలయానికి 12, రామడుగు తహసీల్దార్ కార్యాలయానికి 7 దరఖాస్తులు వచ్చాయి. మిగతావీ వివిధ కార్యాలయాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

**సత్వరమే ఎంబీ రికార్డులు చేయాలి.. బిల్స్ క్లియర్ కావాల్సిందే..**

ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులు ఇంజనీరింగ్ అధికారులు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన తర్వాత అమ్మ ఆదర్శ పాఠశాలల పనులకు సంబంధించి ఎంబీ రికార్డుల ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పాఠశాలలో పూర్తయిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో పనులు పూర్తయిన చోట వెంటనే ఎంబీ రికార్డులు చేయాలని పేర్కొన్నారు. అనంతరం బిల్స్ క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పనులకు సంబంధించిన నిధులు క్లియర్ అయ్యేలా చూడాలని స్పెషలాఫీసర్లను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు పనులన్నీ పూర్తయ్యాయని, ఇంకా ఏమైనా పెండింగ్లో ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పనులకు సంబంధించిన బిల్స్ పెండింగ్లో ఉండకుండా చూసుకోవాలని, 100% బిల్స్ చెల్లించాలని పేర్కొన్నారు. స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు ఫీల్డ్ విజిట్ చేయాలని పేర్కొన్నారు. తద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

**వర్షాల నేపథ్యంలో... అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

జిల్లాలో గత రెండు మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అధికారులంతా మండల కేంద్రాల్లో ఉంటూ పరిస్థితిని సమీక్షించాలని పేర్కొన్నారు. ఏదైనా ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారుల దృష్టికి సమాచారం అందించాలని పేర్కొన్నారు. వన మహోత్సవాన్ని అధికారులు అంతా పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయా శాఖలకు సంబంధించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇన్స్పైర్ మానక్ అవార్డులకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ పవన్ కుమార్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, డీఈవో జనార్దన్ రావు, ఏవో సుధాకర్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**కరీంనగర్ మండల ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించిన సందర్భంలో బిజెపి ఓబీసీ మోర్చా నేతలు**





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**
కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని బిజెపి ఓబీసీ మోర్చా నేతలు డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం ప్రకటించిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు ఆధ్వర్యంలో కరీంనగర్ మండల ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఓబీసీ మోర్చ నేతలు మాట్లాడుతూ బీసీల సంక్షేమం అభివృద్ధి , సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ బీసీ వర్గాలను నమ్మించి మోసం చేసిందన్నారు. దాదాపు 8 నెలల కాలమైనా బీసీల ఏ ఒక్క సమస్యను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించలేదన్నారు. ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకటించి నేడు దాని ఊసే ఎత్తడం లేదన్నారు. బీసీల సమస్యలను పరిష్కరించకుండా బీసీ వర్గాలను మాయమాటలతో మోసం చేస్తూ వారి పట్ల ప్రభుత్వం కపట ప్రేమను చూపిస్తుందని విమర్శించారు. దశాబ్ద కాలాలుగా అన్యానికి గురవుతున్న బీసీలకు తగిన న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మాటిచ్చి నేడు మాట నిలుపుకోలేని పరిస్థితుల్లో ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే బీసీల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను వెంటనే అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనియెడల బీసీల ను ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని, త్వరలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కార్యదర్శి భోగ విజయభాస్కర్ , అడిచెర్ల రాజు , ఏన్నం ప్రకాష్ జెల్లోజు చిట్టిబాబు, ఎడమ సత్యనారాయణ,బత్తిని మహేష్ గౌడ్, ఇసంపల్లి మహేష్ , వంగల రవి, గోపాల్, గుర్రం వెంకటేష్ గౌడ్, ఓదెల మల్లికార్జున్, రంగు సంపత్ గౌడ్,బొడ్డు శంకర్, ఆకుల రమేష్, దేవసాని వేణు, ఆసర్ల రాజు, విలసగరం అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**గోదావరిఖని , జులై 22 (ప్రజాజ్యోతి)**



తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐ ఎఫ్ టి యు) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నికున్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో నిర్వహించిన తెలంగాణ ప్రగతిశీల ఆటోఅండ్ మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 5వ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అధ్యక్షులుగా తోడేటి నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులుగా బొమ్మిడి నాగేష్,ప్రధాన కార్యదర్శిగా ఈ దునూరి నరేష్,సహాయకార్యదర్శి గా పాండ్రాల సంతోష్,కోశాధికారిగా బానోత్ లచ్చిరాం,కార్యవర్గ సభ్యులుగా డి.మోహన్ రావు,మోత్కూరి మల్లికార్జునరావు,ఎనగంటి రమేష్,కూసు నాగరాజు,బి.కొమరయ్య,ఎడ్ల రవి,కొర్ర మంగ్ల,సదయ్య, మహంకాళి ఉప్పలయ్య, అల్లి ఏకాంబ్రం ను ఎన్నుకున్నట్లు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ తెలిపారు.అనంతరం ఈ మహాసభ పలు తీర్మానాలు చేసింది.ఆటో మోటార్ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,నూతన మోటార్ వెహికల్ చట్టాన్ని,హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని,ఆటో మోటార్ కార్మికులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని,ప్రభుత్వమే డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.12వేలు ప్రతి చేయడం డ్రైవర్ కు ఇవ్వాలని,కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, డ్రైవర్లపై వేస్తున్న పెనాల్టీలను,6పన్నులను రద్దు చేయాలని,బొగ్గు గనుల వేలం ప్రక్రియను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర తీర్మానాలు చేసినట్లు జనార్ధన్ తెలిపారు.

# ప్రకృతి పరిరక్షణ ర్యాలీ






**ప్రకృతి పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి**
**నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** పట్టణంలోని ప్రముఖ నారాయణ పాఠశాలలో ప్రకృతి పరిరక్షణ ర్యాలీని నారాయణ పాఠశాల విద్యార్థులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతిని రక్షించాలని, అది మనల్ని రక్షిస్తుందని నినాదాలు చేస్తూ ర్యాలీని చేపట్టడం ప్రయాణికుల్ని విశేషంగా ఆకర్షించుకుంది, నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుంచి ప్రకృతి పర్యావరణం పై అవగాహన కలిగి ఉండాలని, వాటిని రక్షించడానికి మీతో పాటు, మీ ఇంట్లో కుటుంబ సభ్యులు కూడా కృషి చేయడానికి మీరు చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు, వీరు నిర్వహించిన ర్యాలీని ప్రయాణికులు వీక్షిస్తూ, వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడమే కాకుండా వారి యొక్క సామాజిక బాధ్యతలను గుర్తు చేసుకున్నామని పాఠశాల యజమాన్యాన్ని, విద్యార్థినీ విద్యార్థులను అభినందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్ పి అశోక్ కుమార్

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

**జగిత్యాల ప్రతినిధి : జులై 22 ( ప్రజాజ్యోతి ) :**
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



# బొగ్గు గనులు సింగరేణికి దక్కేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి

**భువనగిరి ఎంపి కి ఐ ఎన్ టి యు సి నాయకుడు వినతి**
**గోదావరిఖని , జులై 22 (ప్రజాజ్యోతి)**



తెలంగాణలో ని నాలుగు బొగ్గు బ్లాకులు సింగరేణికి దక్కేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని సింగరేణి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐ ఎన్ టి యు సి)సెక్రెటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సోమవారం హైదరాబాదులో జనక్ ప్రసాద్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణలో ఉన్న బొగ్గు గనులను సెక్షన్ 11ఏ / 17(ఏ) ఎం ఎం డి ఆర్ 1957 ప్రకారం సింగరేణి కే కేటాయించేలా పార్లమెంట్ లో కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఇప్పటికే వేలంలో పెట్టిన కోయాగుడెం , సత్తుపల్లి -3 , శ్రావణ పల్లి -3 కల్యాణి ఖని బ్లాక్ లను సింగరేణి కే కేటాయించేలా పార్లమెంట్ లో కేంద్రాన్ని డిమాండ్ చేయాలని తెలిపారు. భువనగిరి ఎంపీ సానుకూలంగా స్పందించారని, తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇతర పార్లమెంట్ సభ్యులను కలిసి తెలంగాణ ప్రాంతంలో ఉన్న బొగ్గు గనులను సింగరేణి కే కేటాయించేలా పార్లమెంట్ లో ప్రశ్నించాలని కోరతామని హామీ ఇచ్చినట్లు జనక్ ప్రసాద్ తెలిపారు.

# ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

**ప్రజావాణి ఫిర్యాదులు :37**
**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**జగిత్యాల ప్రతినిధి : జులై 22 ( ప్రజాజ్యోతి ) :**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి,రాంబాబు, (లోకల్ బాడీస్) గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# హమాలి కార్మికుల కూలీల ధర పెంచండి

## ఫెర్టిలైజర్స్ యజమానులకు వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్

**సుల్తానాబాద్ జూలై 22 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఫెర్టిలైజర్స్ షాపులో లోడింగ్ అన్లోడింగ్ పనులు నిర్వహించే హమాలీ కార్మికుల కూలి రేట్ల పెంపుదలకై సహకరించాలని ఫెర్టిలైజర్స్ సుల్తానాబాద్ యాజమాన్యానికి జిల్లా హమాలి కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డిమాండ్ నోటీస్ ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ తెలిపారు ఈ సందర్భంగా కడారి సునీల్ మాట్లాడుతూ నిత్యవసరల సరుకులు అగ్గి మండుతున్నాయని కొనబోతే కొరివి అమ్మబోతే అడవిలాగా సామాన్యుని జీవన విధానంపై పెరుగుతున్న ధరలు చిందరవందర చేస్తున్నాయని అన్నారు. రికార్డు తే కాని దొక్కాడని అమాలి కార్మికుల కూలి రేట్లు పెంచడానికి ఫెర్టిలైజర్స్ యాజమాన్యాలు ముందుకు రావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.లేని సందర్భంలో ఆగస్టు లో ఏ రోజు



సుందైనా మెరుపు సమ్మెలకు దిగాల్సిన పరిస్థితులు ఎదురవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ శీనురాజు,అంజయ్య, చంద్రయ, శ్రీను, కాకా, రవి, శివ తదితరులు పాల్గొన్నారు

# గార్డియన్ స్కూల్ లో నేషనల్ ఫ్లాగ్ డే ఉత్సవాలు

- **చిన్నారులచే నేషనల్ ఫ్లాగ్ డ్రాయింగ్ కాంపిటీషన్**
- **విద్యార్థులకు చైర్మన్ ఆధ్వర్యంలో షీల్డ్ ల పంపిణీ**

**జమ్మికుంట,జూలై22( ప్రజా జ్యోతి) :** జాతీయ పతాక దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ పాఠశాలలో జాతీయ పతాక దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మొదటగా జాతీయ పథక సృష్టికర్త పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం చిన్నారులచే నేషనల్ ఫ్లాగ్ డ్రాయింగ్ కంపిటేషన్ నిర్వహించే గెలుపొందిన విద్యార్థులకు సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ చేతుల మీదుగా పిల్లలకు షీల్డ్ లను బహూకరించారు.. మొదటి బహుమతి విష్ణువర్ధన్, రెండవ బహుమతి ప్రణయ్, మూడవ బహుమతి శ్రీమన్ లు గెలుపొందరు. ఈ సందర్భంగా చైర్మన్ రాముల కుమార్ మాట్లాడుతూ జాతీయ పతాకా సృష్టికర్త పింగళి వెంకయ్య మన తెలుగు వాడు కావడం మన అందరికి గర్వకారణం,అదృష్టమని, ప్రతి విద్యార్థి దేశభక్తిని పాఠశాల స్థాయి నుండే పెంపొందించుకోవాలని ఉత్తమ పౌరులుగా తయారు కావాలని దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, మనం దేశానికి ఏమి ఇస్తున్నాం అనే అటువంటి కోణంలో ఉండాలని క్రమశిక్షణ, పట్టుదల తో



ఉన్నత శిఖరాలకు ఎదగాలనికోరారు.ఇటువంటి కార్యక్రమాలు చేయడం ద్వారా పిల్లలలో జాతీయ స్ఫూర్తి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కవి జూకంటి జగన్నాథం సన్మానించిన మున్సిపల్ చైర్మన్ దంపతులు

**సిరిసిల్ల: జులై 22 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్టాత్మక దాశరధి సాహితీ పురస్కారం అవార్డు ఈ సంవత్సరం సిరిసిల్ల వాసి అయిన ప్రముఖ కవి శ్రీ జూకంటి జగన్నాథం పొందిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి దంపతులు జూగంటి జగన్నాథం ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కవి రచయిత జూకంటి జగన్నాథం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అత్యుత్తమ సాహితీ పురస్కారం శ్రీ దాశరధి కృష్ణమాచార్య పురస్కారం అవార్డు రావడం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు గర్వంగా ఉందన్నారు మూడు దశాబ్దాలకు పైగా వారి కవిత ప్రస్థానాన్ని కొనసాగిస్తూ శ్రమ దోపిడీ, రాచరికపు వ్యవస్థ, ప్రభుత్వ వైఫల్యాలు ఇలా మొదలగు అంశాలపై కవితలు రచనలను కొనసాగిస్తూ ప్రజలను చైతన్యపరిచి ప్రజలచే మట్టికవి అని పిలిపించుకొని దాదాపు ఇప్పటివరకు 11 అత్యుత్తమ పురస్కారాలను పొందిన మహానుభావుడు జూకంటి జగన్నాథం అని పేర్కొన్నారు. రాష్ట్ర అత్యుత్తమ



సాహితీ పురస్కారం శ్రీ దాశరధి కృష్ణమాచార్య పురస్కారం అవార్డు రావడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# అపోలో రిచ్ ఆస్పత్రిలో అందుబాటులో బ్రెయిన్ స్ట్రోక్ చికిత్స

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

కరీంనగర్ అపోలో రీచ్ ఆస్పత్రిలో బ్రెయిన్ స్ట్రోక్ చికిత్స అందుబాటులో ఉందని ఆస్పత్రి ఏఓ నాగ సతీష్, ప్రముఖ న్యూరాలజిస్ట్ అన్నం హరికృష్ణ సుబ్రత్ కుమార్ సోరెన్ తెలిపారు. సోమవారం కరీంనగర్‌లోని అపోలో రీచ్ ఆస్పత్రిలో ప్రపంచ మెదడు దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం వంటి పరిస్థితులు నిత్యం కనిపిస్తున్నాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెదడులోని రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం, కొందరిలో పక్షవాతం వంటివి నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరం అన్నారు.అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన అధునాతన సాంకేతికత అందుబాటులో ఉందన్నారు. 10 మందికి పరీక్షలు నిర్వహిస్తే 6-7 మంది ఇలాంటి సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. పక్షవాతం వచ్చిన వెంటనే న్యూరాలజిస్టును సంప్రదించడం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. మెదడును స్టంట్ చేసే పద్ధతి




అపోలో రీచ్ లోనే ఉందన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, 100 మరణాలలో 74 శాతం అసంక్రమిత వ్యాధుల కారణంగా సంభవిస్తున్నాయి. మెదడుకు సంబంధించిన ఈ వ్యాధుల్లో దేశం 2వ స్థానంలో ఉందన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# తల్లి జ్ఞాపకార్థం అంగన్వాడీ పాఠశాలలో కుర్చీల వితరణ





**ఎండపల్లి, జులై 22( ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా గోడిశాలపేట గ్రామంలో కందికట్ల రామలచ్చవ్వ జ్ఞాపకార్థం కుమారుడు కందికట్ల రాజేష్ అంగన్వాడీ పాఠశాలలో సోమవారం 30మంది విద్యార్థులకు కుర్చీలను బహుకరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో ఉపాద్యాయుల కొరత వల్ల విద్యా వాలంటీర్ నీ నియమించడంపై 3వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు ఓరగంటి చిన్నక్క, అంగన్వాడీ వర్కర్ ఎం డి షరీఫ, గోపు రాకేష్, చిలువేరు వెంకటేష్, సంద సంతోష్, ఓరగంటి పున్నయ్య, బత్తుల మహేందర్, గర్షకుర్తి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షించే చర్యల కాలయాపన వల్లే ఇద్దరు కార్మికుల మృతి

**- టీబీజీకేఎస్ అధ్యకుడు మిర్యాల రాజీరెడ్డి**

**రామగిరి, జూలై 22 (ప్రజాజ్యోతి) :**

పైప్లైన్ లీకేజీ మరమత్తు పనులు చేస్తూ కూలిన మట్టిలో చిక్కుకుపోయిన కార్మికులను రక్షించేందుకు చెప్పట్టల్సిన చర్యల్లోను అధికారుల కాలయపన వల్లే ఇద్దరు కార్మికులు మృతిచెందారని టీబీజీకేఎస్ అధ్యకుడు మిర్యాల రాజీరెడ్డి వాఖ్యానించారు. ఓకె కుటుంబం, ఒకే రక్షణ, ఒకటే లక్ష్యం అనే సింగరేణి నినాదానికి తూట్లు పొడుస్తు కార్మికులు వేరు అధికారులు వేరు అనే రీతిలో యాజమాన్యం వైఖరి ఉందని విమర్శించారు. సోమవారం ఆర్జీ-3 ఏరియాలోని ఓసిపి-2 గని ఆవరణలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షానికి తడిసి ముద్దయిన ప్రాంతంలో ఇరుకైన గుంతలో పనులు నిర్వహించడం శ్రేయస్కరం కాదని ప్రమాదంలో మృతి చెందిన ఉప్పు వెంకటేశ్వర్లు ముందే అధికారులకు తెలియజేసిన, పెడచెవిన పెట్టి ప్రమాదానికి కారణమైన అధికారులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. పని స్థలంలో రక్షణ చర్యలను పాటించని ఓసిపి టు యాజమాన్యం ప్రమాదం జరిగిన, రక్షించే చర్యల్లోనూ కాలయాపన చేయడం మూలంగానే ఇద్దరు కార్మికులు మృతి చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుభవజ్ఞుడైన కార్మికుని మాటలను పెడ చెవిన పెట్టి ప్రమాదానికి కారణమైన అధికారులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ఉద్యమం చేపడాతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్జీ-3 ఏరియా టీబిజికేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, నాయకులు దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రావు, బొడ్డు వినయ్ కుమార్, గండి శీను, దాసరి మల్లేష్, రమేష్, సదానందం, రవి శంకర్, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్, గణేష్, సురేష్, సతీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ సివిల్ అభయ హస్తానికి సింగరేణి పేరు పెట్టాలి

**రూ.5కోట్లు ఇవ్వడం సరికాదు టీబీజీకేఎస్ అధ్యక్షులు రాజిరెడ్డి**

**గోదావరిఖని , జులై 22 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలె ప్రవేశపెట్టిన రాజీవ్ సివిల్స్ అభయహస్తానికి సింగరేణి పేరు పెట్టాలని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకానికి సింగరేణి యాజమాన్యం రూ5 కోట్ల నిధులు ఇవ్వడం సరికాదన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలతో పాటు సింగరేణి పరిసర ప్రాంత పిల్లలకు గ్రూప్స్ పోటీ పరీక్షల ప్రిపరేషన్ కావడానికి ప్రత్యేక కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయకుండా సింగరేణి నిధులు మాత్రం రాష్ట్ర ప్రభుత్వ పథకానికి బదలాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు చెప్పారని సంస్థ చైర్మన్ నిధులను కేటాయించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి మొక్కుబడిగా నిరసన తెలిపిందని ఎద్దేవా చేశారు. గుర్తింపు సర్టిఫికెట్ రావడం లేదని చెబుతున్న ఆ యూనియన్ నాయకులు అధికారిక కార్యక్రమాలలో పాల్గొనడంలో ఆంతర్యం ఏమిటని రాజిరెడ్డి ప్రశ్నించారు. ఐఎన్టీయూసీ కూడా ఎందుకు నోరు మెదపడం



లేదన్నారు. ఇప్పటికైనా గెలిచిన రెండు కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజీవ్ గాంధీ పేరుకు బదులు సింగరేణి సంస్థ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు విలేకరుల ఈ సమావేశంలో నాయకులు నూనె కొమురయ్య పార్లపల్లి రవి, చెలుకలపల్లి శ్రీనివాస్, చల్లా రవీందర్ రెడ్డి, పింగళి సంతోష్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, శేషగిరి పాల్గొన్నారు.

# రైస్ మిల్ తనిఖీ



**కొడిమ్యాల,జూలై 22 (ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ సరస్వతి రైస్ మిల్లును జిల్లా అదనపు డిఆర్డిఓ సోమవారం తనిఖీ చేశారు. ఆయన వెంట సీఐ నీలం రవి,ఎమ్మార్వో రాజమణి ఉన్నారు.

# బీసీ డిక్లరేషన్ కాలయాపన కి నిరసనగా తహశీల్దార్‌కి వినతి పత్రం

**జమ్మికుంట, జూలై22( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం లోని తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, ఓబీసీ మోర్చ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్దిదారుని అకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. బీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు.అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు, ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు



ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు.. ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించారు...ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు బూరుగుపల్లి రాము,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు దొంతరవేని రమేష్, మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు,జడల శ్రీనివాస్,జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్, ఏనమగండ్ల వీర స్వామి, పులూరి ఈశ్వర్, భీమిలి కిషన్ రావు, దేవులపల్లి నవీన్ పాల్గొన్నారు..

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వొడితల ప్రణవ్



**జమ్మికుంట,జూలై22( ప్రజా జ్యోతి):** వీణవంక మండలం కిష్టంపేట గ్రామంలోని స్వర్ణలత గార్డెన్స్ లో కర్ర విశ్వనాథ్ రెడ్డి కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకలకు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరై ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి,కొమ్మిడి రాకేష్ రెడ్డి, మేకల ఎల్లారెడ్డి, మ్యాక వీరయ్య,కర్ర కుమార్ రెడ్డి, కర్ర తిరుపతి రెడ్డి, కామిడి శ్రీపతి రెడ్డి, పత్తి సమ్మి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలకు మరమ్మతు చేయించాలి

**మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**జగిత్యాల ప్రతినిధి : జూలై 22 ( ప్రజాజ్యోతి ) :**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇటీవల కాలంలో విస్తారంగా కురిసిన వర్షాలకు పలు వార్డుల్లో దెబ్బ తిన్న రోడ్లను, డ్రైనేజీలను మరమ్మతు చేయించాలని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి వర్షం నీరు నిల్వ ఉన్న ప్రాంతం, దెబ్బతిన్న డ్రైనేజీలను భారీ వృక్షాలు కులిన ప్రాంతంను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

**బైపాస్ రోడ్డుపై ప్రమాదకరమైన చెట్లను తొలగించాలి...** జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు పై రోడ్డు వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్న దృష్ట్యా సెంట్రల్ లైటింగ్ మధ్యలో ఉన్న చెట్లను, ధర్మపురి రోడ్డు ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపుల ప్రమాదకరమైన చెట్లు తొలగించాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు భారీ వృక్షాలు, చెట్లు విద్యుత్ స్తంభాలపై పడి నేలకొరిగాయి వాటిని వెంటనే మరమ్మతు పనులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ పద్మసింగారావు,విద్యుత్ అధికారులు, శానిటేషన్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వర్షానికి దెబ్బతిన్న గ్రామలను సందర్శించిన నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్





**జమ్మికుంట, జూలై22( ప్రజా జ్యోతి):**

వీణవంక మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను, చెరువులను, సందర్శించి ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ అధికారులతో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఫోన్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అన్నారు..వీణవంక మండలం అచ్చంపల్లి డి బి ఎమ్ 6 కాలువను, కనపర్తి గ్రామ రొడ్ ను పరిశీలించి అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి ప్రతిపాదనలు తయారు చేయాలని వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్, ఉపసర్పంచ్ అల్లపు రెడ్డి దేవీందర్ రెడ్డి, నాయకులు పత్తి సమ్మి రెడ్డి, చిన్నాల ఐలయ్య, పర్లపల్లి ప్రసాద్, ఏలేటి శ్రీపాల్ రెడ్డి, శ్రీపతి రెడ్డి, మ్యాక వీరయ్య, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**కొడిమ్యాల,జూలై 22,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని సోమవారం మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్,నాయకులు పుణుగోటి కృష్ణారావు,కొత్తూరి స్వామి,గడ్డం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ ఆడేపు రవీందర్**

**తంగళ్ళపల్లి జూలై 22 (ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ ఆడేపు రవీందర్ పేర్కొన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల స్థాయి కార్యకర్తల సమావేశం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్, బిజెపి పార్లమెంటు కో కన్వీనర్ ఆడేపు రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలకు మండల ముఖ్య కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని మార్గ నిర్దేశం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేశారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినటువంటి ఆరు పథకాలు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడమే దీనికి నిదర్శనమని దుయ్యబట్టారు. రైతు భరోసా, గృహలక్ష్మి, రైతు రుణమాఫీ, మహిళలకు జీవన భృతి, ఇలా ఆరు గ్యారెంటీ పథకాలు పేపర్ కు మాత్రమే పరిమితమయ్యాయని, ఆచరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతు రుణమాఫీ ప్రకటించి, రైతు భరోసా పూర్తిగా ఎగవేసిన ఘనత



కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజాక్షేత్రంలో ముందుకు వెళ్లామని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అహర్నిశలు పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కలికోట కాళీ చరణ్, మండల ఉపాధ్యక్షులు ఇటుకల రాజు, ఇటుకల మహేందర్, మహిళా మండల అధ్యక్షురాలు కోడం భవిత, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కశెట్టి రాజేందర్, బీజేవైఎం నాయకులు కోసిని వినయ్ యాదవ్, ఆశిర్వాద్ సోషల్ మీడియా ఇన్చార్జి కన్నె అరుణ్, సీనియర్ నాయకులు ఆసాని లింగారెడ్డి జూకంటి అఖిల్, నాయకులు జింధం సంతోష్, సిరిసిల్ల శ్రీనివాస్, గోనేపల్లి శ్రీనివాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

**బిజెపి నాయకులు తహసిల్దార్ కు వినతిపత్రం**



**ముస్తాబాద్ జూలై 22(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చిగురు వెంకన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బీసీ డిక్లరేషన్ ను అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చాలని బీసీ జనగణన చేపట్టాలని తహసిల్దార్ సురేష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఓబీసీ మండల మోర్చా అధ్యక్షుడు చిగురు వెంకన్న మాట్లాడుతూ కామారెడ్డి అసెంబ్లీ ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీ కమిషన్ ఏర్పాటు చేసి బీసీ జనగణన చేపట్టి స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్ 23 నుండి 42 శాతం కు పెంచుతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఇచ్చిన మాటను మరచి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,వెంటనే బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని ముస్తాబాద్ మండల ఓబీసీ అధ్యక్షులు చిగురు వెంకన్న ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎదునూరి గోపి,చిట్నేని శ్రీనివాసరావు,ఈడుగురాళ్ల సురేష్,కస్తూరి కార్తీక్ రెడ్డి,కాసోడీ రమేష్,సాయి, శ్రీనివాస్,రమేష్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు... అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సిరిసిల్ల: జూలై 22(ప్రజా జ్యోతి)**

ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో ప్రజల నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సోమవారం అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజావాణి కు వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారని తెలిపారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు. రెవెన్యూ శాఖకు 52, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 11, డీపీఓకు 4, ఉపాధి కల్పన కార్యాలయానికి, డీపీఆర్ఈ, ఎస్సీసీ, జిల్లా సంక్షేమ శాఖ కు మూడు చొప్పున, తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయానికి, ఆర్ అండ్ బీ, వ్యవసాయ శాఖకు, ఎక్సైజ్ శాఖకు, పౌర సరఫరాల శాఖ కు, విద్యాశాఖకు రెండు చొప్పున, వేములవాడ, గంభీరావుపేట, చందుర్తి, బోయినపల్లి ఎంపీడీవో కార్యాలయాలకు, ఎస్సీ అభివృద్ధి శాఖకు, సర్వే, డీసీఓ బీసీ, ఎస్సీ కార్యాలయం, డీఎంహెచ్ఓ, జడ్పీ సీఈవో



కార్యాలయాలకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 101 వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు

**పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు**



**ముస్తాబాద్ జూలై 22(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా బాపురెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాపురెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అనంతరం జంగా బాపురెడ్డి మృతదేహంపై కాంగ్రెస్ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి జంగా బాపురెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త కలెక్టరేట్ ను సెప్టెంబర్ 15 వరకు సిద్ధం చేయండి

**నిర్మాణ పనులు వేగవంతం చేయాలి..**

**అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి..**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**నూతన కలెక్టరేట్ పనుల పరిశీలన**



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులన్నీ పూర్తి చేసి సెప్టెంబర్ 15 వరకు ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పనులన్నీ ఎప్పటికప్పుడు వేగవంతం చేయాలని సూచించారు. పనులపై నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ లోని నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ లో నిర్మాణ పనులను క్షుణ్ణంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. నిర్మాణ పనులకు సంబంధించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లోరింగ్, వాష్రూమ్స్ కిటికీలు, తలుపుల ఏర్పాటుకు సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వాష్ రూమ్స్ , విద్యుత్తు పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అలాగే కొత్త కలెక్టర్ ఛాంబర్ ను సందర్శించి పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని, ఇందులో రాజు పడవద్దు అని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. ఈ మేరకు నిర్మాణ పనులకు సంబంధించిన నిధుల మంజూరుకు తన కృషి చేస్తానని, పెండింగ్లో ఉన్న బిల్లులు ఇప్పించే ప్రయత్నం చేస్తానని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దాదాపు రెండు గంటల పాటు పనులన్నీ పర్యవేక్షించారు జిల్లా కలెక్టర్. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సాంబశివరావు, కాంట్రాక్టర్ మధుసూదన్ రాజు, ఆర్ అండ్ బి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వస్త్ర పరిశ్రమ

## రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న రాణి రుద్రమ

**సిరిసిల్ల: జూలై 22 (ప్రజా జ్యోతి)**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరం సందర్శించి వస్త్ర పరిశ్రమ జేఏసీకి బిజెపి తరఫున పూర్తి మద్దతు తెలిపిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ మున్సిపల్ మాజీ చైర్మన్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్ పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎనగంటి నరేష్ ఉపాధ్యక్షులు గాజుల సదానందం, మోర శ్రీహరి, ఊరగొండ రాజు, దాసరి శ్రీనివాస్, గాజుల వేణు, కోడం ఆనంద్, బాబు, దుమాల శ్రీకాంత్, కోడం శ్రీనివాస్, సుంచు ప్రకాష్, అంకారపు రాజు, గుడ్ల సురేష్, మెరుగు శ్రీనివాస్, కోరంపల్లి రమేష్, బాల్సాని అనిల్, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




# దరఖాస్తులకు ఆహ్వానం

**తంగళ్ళపల్లి జూలై 22 (ప్రజా జ్యోతి)**

తంగళ్ళపల్లి లోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జనరల్ డిగ్రీ ఫస్ట్ ఇయర్ స్పెషల్ డ్రైవ్ ప్రవేశాలకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రెహానా ఇఫత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024- 25 విద్యా సంవత్సరానికి గాను జనరల్ డిగ్రీ లో సి.బి.సి.ఎస్ విధానంలో ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్స్, బీకాం సి.ఏ, బి.ఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన గిరిజన, గిరిజనేతర విద్యార్థులను ఈనెల 24 లోపు దరఖాస్తులు స్వీకరించబడునని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తులు చేసుకోగలరని వెల్లడించారు. పూర్తి సమాచారం కోసం ఈ నెంబర్ 09182351238 సంప్రదించాలని సూచించారు.

# గంజాయి కేసులో ఇద్దరు నిందుతులు అరెస్ట్

100 గ్రా"గంజాయి, బైక్, రెండు మొబైల్స్ స్వాధీనం.

**సిరిసిల్ల: జులై 22 (ప్రజా జ్యోతి)**

ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన చింతలపల్లి నాగిరెడ్డి, కరీంనగర్ పద్మా నగర్ కు చెందిన గుర్రాల నిఖిల్ రెడ్డి గంజాయి కేసులో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు రూరల్ సిఐ మొగిలి పేర్కొన్నారు. సిరిసిల్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఇల్లంతకుంట ఎస్.ఐ శ్రీకాంత్ తో కలసి వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన చింతలపల్లి నాగిరెడ్డి అనే వ్యక్తి కరీంనగర్ లో ఒక వాటర్ ప్లాంట్ లో పని చేస్తూ కరీంనగర్ కి చెందిన గుర్రాల నిఖిల్ రెడ్డి తో పరిచయం ఏర్పడి, ఇద్దరు వ్యక్తులు గంజాయి తాగడానికి అలవాటు పడి కరీంనగర్ లో తెలియని వ్యక్తి వద్ద తాగడానికి ,అమ్మడానికి గంజాయి కొనుగోలు చేసి ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో అమ్మడానికి వస్తున్నారన్న సమాచారం మేరకు వంతడుపుల గ్రామ శివారు లో సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఇద్దరు నిందుతులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, రెండు మొబైల్స్ స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ కి తరలించడం జరిగింది. యువత గంజాయికి అలవాటు పడి వారి



జీవితాలను నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని తరచు వారిని గమనిస్తూ ఉండాలన్నారు.ప్రజలు ఎవరైనా గంజాయి కి సంబంధించిన సమాచారం డయల్100 లేదా టాస్కోర్స్ సి.ఐ ఫోన్ నెంబర్ 87126 56392 కి సమాచారం అందించగలరని తెలిపారు. గంజాయి అక్రమంగా రవాణా చేసిన,విక్రయించిన తగిన వారిపట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది అని హెచ్చరించారు.

# వర్షం బీభత్సానికి వరదల్లో చిక్కుకున్న బుడగ జంగాల కాలనీ





- బాధితులను ఓదార్చిన వొడితల ప్రణవ్
- మంత్రి పొన్నం సహకారంతో అన్ని విధాల ఆదుకుంటాం
- వరద బాధితులకు ప్రణవ్ భరోసా

**జమ్మికుంట, జులై22( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ పట్టణంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని 23వ వార్డు పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయింది. ఈ కాలనీలో దాదాపు 300 మంది బుడగ జంగాల కుటుంబ సభ్యులు గుడిసెలు వేసుకుని అనేక సంవత్సరాల నుండి నిరుపేద జీవితాలను గడుపుతున్నారు. భారీ వర్షాల వల్ల అనేక గుడిసెలపై గల తాత్కాలిక పైకప్పులు కొట్టుకుపోగా... దాదాపు మొత్తం గుడిసెలు సగం నీటిలో కూరుకుపోవడంతో వస్తువులు, దుస్తులు,పక్క బట్టలు, రేషన్ బియ్యం ఇతర సరుకులు నీట మునిగిపోవడంతో వారు వీధుల పాలయ్యారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడిత ప్రణవ్ ప్రత్యేకంగా బుడగ జంగాల కాలనీలో పర్యటించి ప్రతి ఇంటిని పరిశీలించారు.. ప్రతి కుటుంబాన్ని పలకరించి జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బుడిగా జంగ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తాము వర్షాలు వచ్చినప్పుడల్లా ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంటున్నామని... తమకు స్వంత గృహాలు లేవని... రోడ్లు డ్రైనేజీలు కూడా లేవని... కూలి నాలి చేసుకుంటూ పిల్లాపాపలతో నిరుపేద జీవితాలను గడుపుతున్నట్లు తమ గోడును వొడితల ప్రణవ్ తో వెళ్లబోసుకున్నారు. ఇదంతా విని చెలించిపోయిన ప్రణవ్ తాను తప్పకుండా సమస్యలను తక్షణమే జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్తానని... వారి ద్వారా ప్రభుత్వం దృష్టి కూడా మీ సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని బుడిగ జంగాలకు ఈ సందర్భంగా ప్రణవ్ హామీ ఇచ్చారు. కాగా బుడగ జంగాల కాలనీలో అక్కడి బాధితుల సమక్షంలోనే హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కు ప్రణవ్ ఫోన్ చేసి తక్షణమే 23వ వార్డులో పర్యటించి ఇప్పటికిప్పుడు తీసుకోవలసిన చర్యలను తీసుకోవాలని... అలాగే వారికి సంబంధించిన సమస్యలను పూర్తిగా తెలుసుకొని ఒక నివేదికను తయారు చేయాలని కోరారు..రోడ్లు డ్రైనేజీ విషయంలో ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని ప్రణవ్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.

# జూకంటి జగన్నాథం సన్మానించిన ప్రజా సమీకృత సేవ కమిటీ సభ్యులు


**సిరిసిల్ల: జులై 22 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్ఠాత్మక దాశరధి సాహితీ పురస్కారం ఈ సంవత్సరం సిరిసిల్ల వాసి అయిన ప్రముఖ కవి శ్రీ జూకంటి జగన్నాథం పొందిన సందర్భంగా ప్రజా సమీకృత సేవా కమిటీ సభ్యులు జూగంటి జగన్నాథం గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రముఖ కవి రచయిత శ్రీ జూకంటి జగన్నాథం కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అత్యుత్తమ సాహితీ పురస్కారం శ్రీ దాశరధి కృష్ణమాచార్య పురస్కారం లభించడం మనందరికీ ఎంతో గర్వకారణం అని అన్నారు.. దాదాపుగా మూడు దశాబ్దాలకు పైగా జూకంటి జగన్నాథం గారు వారి కవిత ప్రస్థానాన్ని కొనసాగిస్తూ శ్రమ దోపిడీ, రాచరికపు వ్యవస్థ, ప్రభుత్వ వైఫల్యాలు ఇలా మొదలగు అంశాలపై కవితలు రచనలను కొనసాగిస్తూ ప్రజలను చైతన్యపరిచి ప్రజలచే మట్టికవి అని పిలిపించుకొని దాదాపు ఇప్పటివరకు 11 అత్యుత్తమ



పురస్కారాలను పొందిన మహానుభావుడు జూకంటి జగన్నాథం గారు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రవివర్మ, రమేష్, బండ .నాంపల్లి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం

**సిరిసిల్ల: జులై 22 (ప్రజా జ్యోతి):** సిరిసిల్ల పట్టణంలో ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్ 23% శాతం నుండి 42 శాతానికి పెంచుతానని హామీ ఇచ్చారు. బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా సిరిసిల్ల పట్టణ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి అంకారపు రాజు ఆధ్వర్యంలో పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ కౌన్సిలర్లు గుడూరు భాస్కర్, బోలుగం నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి రాజసింగ్, పట్టణ బీజేవైఎం అధ్యక్షుడు వంగా అనిల్ సిరిసిల్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బిజెపి ఇనగంటి నరేష్, పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు ఊరగొండ రాజు,గాజుల సదానందం, పట్టణ మహిళా అధ్యక్షురాలు పద్మ, మోర శ్రీహరి, మ్యాన రాంప్రసాద్, చొప్పదండి అంజన్న, 25 వ వార్డు బూత్ అధ్యక్షుడు భారత మహేష్, సురేష్ తదితరులు ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు.



## దేవాలయ భూములలో అక్రమ నిర్మాణాలను అరికట్టాలి

– 31 వ వార్డ్ కౌన్సిలర్ పెండం గణేష్ – ప్రజావాణిలో ఫిర్యాదు

కోరుట్ల ప్రతినిధి జులై 22 (ప్రజా జ్యోతి)



కోరుట్ల పట్టణంలోని ఐలపూర్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను అరికట్టాలని 31,వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా పెండెం గణేష్ మాట్లడుతూ కోరుట్ల పట్టణంలోని సర్వే నెంబర్ 1399 లో 0-26 గుంటలు, 1492 లో 3-17 గుంటలు, 1505 లో 1-25 గుంటలు, 1521 లో 1-24 గుంటల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూమిలో గతంలో దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారులు కొలతలు చేసి హద్దులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కానీ కొందరు ఈ భూమిపై కన్నేసి ప్రక్కన ఉన్న సర్వే నెంబర్లలో ఉన్న భూములలో కొంత భూమిని కొనుగోలు చేసి, దేవాలయ భూమికి సంబంధించిన భూమిలో హద్దులు చూపిస్తూ ఆక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని అన్నారు. దేవాలయ భూమికి సంబంధించిన భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేసి, అక్రమ నిర్మాణాలు చేసే వ్యక్తులపై మున్సిపల్ చట్ట ప్రకారము చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్



**సిరిసిల్ల: జులై 22 (ప్రజా జ్యోతి):** ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10 గంటల నుండి 3 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్తుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన వొడితల ప్రణవ్

**జమ్మికుంట, జులై22 ( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.మూడు రోజుల కురుస్తున్న వర్షాల తో పాఠశాలలో ఉన్న పై కప్పు రేకులు పగిలి వర్ష కాలంలో అందులో నుండి వర్షపు నీళ్లు వస్తున్నాయని పాఠశాలలో నూతన తరగతి గదులు , మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని ఉపాధ్యాయులు వొడితల ప్రణవ్ గారి దృష్టికి తీసుకొనివచ్చారు. ఉపాధ్యాయుల విన్నపాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొని వెళ్లి పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.

